# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 07, జూన్ 2023 8 పేజీలు


## ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా నేరాలు తగ్గుముఖం

-270 వాహనాలతో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సురక్ష ర్యాలీ

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



2 లో..

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే సురక్ష దినోత్సవం సందర్భంగా ఉదయం 9గంటలకు స్థానిక ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఐఏఎస్, స్థానిక శాసన సభ్యులు జోగురామన్న బోథ్ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు, జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కమార్‌రెడ్డి చేతుల మీదుగా సురక్ష ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

## పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం..

# కృషి చేస్తుంది

**ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్**



*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఏసిసి ప్రాంతంలో గల సూర్య కిరణ్ ఇండస్ట్రీస్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్దపల్లి పార్ల మెంటు సభ్యులు బోర్ల కుంట వెంకటేష్ నేత, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, మంచి ర్యాల నియో జకవర్గ శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి హాజరయ్యారు.



2 లో..

## జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ పారిశ్రామిక....

4లో...

# ప్రగతి ఉత్సవం

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**



*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు పట్టణంలోని అంబేద్కర్ భవనంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వ హించారు. ముందుగా ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జిఎం నర్సింహా రెడ్డి పరిశ్రమల ద్వారా వివిధ రంగాలలో అభివృద్ధి చెందిన వారి జాబితాను వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి ఎంతో ప్రోత్సహిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల ద్వారా ప్రోత్సహించడంతో పది మందికి ఉపాధి కలుగుతుందన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలని కోరుకుంటున్నామన్నారు.

## పరిశ్రమల అభివృద్ధికి

# కృషి చేయాలి



4లో...

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

*కాగజ్‌నగర్, ప్రభాతవార్త :*

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి కృషిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలను పురస్కరించుకొని మంగళవారం పారిశ్రామిక ప్రగతి దినోత్సవం సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పియం క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, చాహత్ బాజ్‌పాయి, జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి, సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కులతో కలిసి జ్యోతి ప్రజ్వజల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



వివరాలు 2 లో..

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

## ఘనంగా చెరువుల పండుగను

# నిర్వహించాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8వ తేదిన (ఊరూరా చెరువుల పండుగ) దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో ఉన్న చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలపై డాక్యుమెంటరీ సిద్ధం చేయాలని సూచించారు. ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో చెరువుల వద్ద దేవాలయాలకు(కట్టమైసమ్మ) ప్రత్యేక పూజలు నిర్వహించాలని, చెరువుల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భోజనం చేయాలన్నారు.

## గ్రూప్1 పరీక్ష పకడ్బందీగా

# నిర్వహించాలి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :*

ఈనెల 11వ తేదీన నిర్వహించే గ్రూప్ 1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అధికారులను అదేశించారు. గ్రూప్ 1 పరీక్షకు సంబంధించి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలను అన్ని విధాల సిద్ధం చేయాలన్నారు. కేంద్రాల్లో అవసరమైన తాగునీటి వసతి కల్పించాలని, విద్యుత్ సౌకర్యాలతో పాటు అవసరమైన ఇతర అన్ని రకాల వసతులు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 10 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉదయం 10.30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని 1 పూర్తవుతుందని, అభ్యర్థులను ఎనిమిది గంటల నుండి సెంటర్ లోపలికి పంపించాలని సూచించారు.

**జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం**

2 లో..



# ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా నేరాలు తగ్గుముఖం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటి పేజీ తరువాయి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే సురక్ష దినోత్సవం సందర్భంగా ఉదయం 9గంటలకు స్థానిక ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఐఎఎస్, స్థానిక శాసన సభ్యులు జోగురామన్న బోథ్ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు, జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా సురక్ష ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈర్యాలీలో జిల్లా పోలీసులకు సంబంధించిన వర్టికల్స్ అనగా 100 డయల్,





బ్లూ కోర్ట్, పెట్రోకార్, క్లూస్ టీం డాగ్ స్క్వాడ్, రిసెప్షన్ , ఫ్యామిలీ కౌన్సెలింగ్, సీసీ టీఎస్ఎస్, సైబర్ క్రైమ్, కమాండ్ కంట్రోల్ సెంటర్, షీటీం కమ్యూనిటీ పోలీసింగ్, ట్రాఫిక్ అనే అంశాలతో కూడిన శకటాలను పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా తిప్పి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా స్పెషల్ పార్టీ, క్యూఆర్టి సిబ్బంది నిర్వహించే విధులను అర్థమయ్యేలా శకటాల ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాకు కేటాయించబడిన 100 ద్విచక్ర వాహనాలు, 35 బొలెరో వాహనాలు, 20 ఇన్నోవా వాహనాలు పాల్గొని మొత్తం 270 వాహనాలతో సురక్ష ర్యాలీని పట్టణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్రంలో జిల్లాలో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టడానికి ముఖ్య కారణం పోలీసులు అవలంభిస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ముఖ్య కారణమని తెలిపారు. దేశంలోనే తెలంగాణ పోలీసులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించి ప్రజలకు చేరువచేసేలా ప్రభుత్వం వినత్న ఆలోచనలతో ముందుకు సాగుతుందని తెలియజేశారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ తెలంగాణ పోలీసుల పనితీరు దేశంలోని ప్రత్యేకమైనదని తెలంగాణ పోలీసులకు దేశంలో ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. ఈ ర్యాలీలో పాల్గొన్న



వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ పారిశ్రా మిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ఎన్నో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకొని పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు పరిపాలనా పరమైన ఫలాలు అందించేందుకు రాష్ట్రంలో జిల్లాల విభజనతో పాటు ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందించేందుకు గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలు, సమీకృత కలెక్టరేట్ భవనాలు, పోలీసు అధికారుల కార్యాలయాలను ఏర్పాటు చేసి సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యపరమైన సేవలను వేగంగా అందించేందుకు, వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచే ఆలోచనతో ప్రతి జిల్లాలో వైద్య కళాశాల, నర్సింగ్ కాశాలలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల ఫలాలను మారుమూల ప్రాంతాల వరకు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారుల సమన్వయంతో సేవలను సులభతరం చేయడం జరిగిందని తెలిపారు. నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీ,ఆసరా పెన్షన్ పథకం ద్వారా వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతులకు, ఒంటరి మహిళలకు ప్రతి నెల పెన్షన్ అందించడం జరుగుతుందని, పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునే మహిళలకు కేసీఆర్ కిట్



అందించడంతో పాటు పుట్టింది అమ్మాయి అయితే 13వేల రూపాయలు, అబ్బాయి అయితే 12వేల రూపాయలు అందిస్తూ వారికి అవసరమైన టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల జీవనానికి భరోసా భద్రత కల్పిస్తుందని తెలిపారు. రైతుబంధు, రైతుభీమాతో పాటు రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి రైతు ఆత్మహత్యలను నివారించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు టీప్రైడ్, టి ఐడియా, ఇతర సంబంధిత అనేక కార్య క్రమాల ద్వారా అవసరమైన అనుమతులను మంజూరు చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. టి.ఎస్.ఐ పాస్ చట్టము ద్వారా జిల్లాలో 2014 నుండి ఇప్పటి వరకు 9సంవత్సరాల కాలంలో 548 యూనిట్లు 916 అనుమతుల కొరకు దరఖాస్తు చేయగా 765 అనుమతులు వివిధ శాఖల ద్వారా మంజూరు చేయడం జరిగిందని, 6వేల 208 కోట్ల రూపాయల పెట్టుబడితో 423 పరిశ్రమలు స్థాపించుట ద్వారా 4వేల 721 మందికి ఉపాధి కల్పించుట కొరకు అనుమతులు పొంది 5పరిశ్రమలలో ఉత్పత్తి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. టి-ఐడియా పథకం ద్వారా 238 దరఖాస్తులకు 31.71కోట్ల రూపాయల సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని, టి-ప్రైడ్ పథకం ద్వారా షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారి 1వేయి 93 దరఖాస్తులకు రూపాయలు 44.23 కోట్ల రూపాయలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారి 313 దరఖాస్తులకు 14.34 కోట్ల రూపాయలు, దివ్యాంగులకు 63 దరఖాస్తులకు 2.63 కోట్ల రూపాయల రాయితీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గాల, మండలాల వారీగా మేళాలు నిర్వహించి పారిశ్రామిక పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పెట్టుబడి రాయితీ, ప్రభుత్వ ప్రోత్సాహకాల వివరాలను తెలియజేసి పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని తెలిపారు. వివిధ రకాల ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో నిరుద్యోగ యువతను నిరుద్యోగ యువతను ప్రోత్సహించి పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని తెలిపారు. దళిత కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపట్టిన దళిత బంధు పథకాన్ని అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. దళిత బంధు పథకంలో కొంతమంది అర్హత గల యువత కలిసి జిన్నింగ్ మిల్లు, రైస్ మిల్లులాంటి పరిశ్రమల స్థాపనకు సంయుక్తంగా చేయాలని, ఈ క్రమంలో అవసరం అయితే బ్యాంకుల నుండి రుణ సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## పారిశ్రామిక రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటి పేజీ తరువాయి :** పారిశ్రామిక రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక భుక్తాపూర్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయం డీటీఎన్‌టీ హాల్‌లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ ప్రారంభి ంచారు. స్వయం ఉపాధికి, పారిశ్రామవేత్తలకు పరిశ్రమల శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను, జిల్లా ప్రగతి నివేదికను పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ పద్మ భూషణ్ రాజు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలు స్థాపించి ఉపాధి పొందాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురికి మెమొంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ నటరాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఎల్డీయం భాస్కర్ ప్రసాద్; విజయ డైరీ డీడీ మధుసూదన్ పాల్గొన్నారు.

## ఘనంగా చెరువుల పండుగను నిర్వహించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8వ తేదిన (ఊరూరా చెరువుల పండుగ) దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో ఉన్న చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలపై డాక్యూమెంటరీ సిద్ధం చేయాలని సూచించారు. ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో చెరువుల వద్ద దేవాలయాలకు(కట్టమైసమ్మ) ప్రత్యేక పూజలు నిర్వహించాలని, చెరువుల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భోజనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీకేడ్లను ఏర్పాటుచేసి చెరువుల వద్ద గజ ఈతగాళ్లను ఉంచాలని సూచించారు. అనంతరం ఈనెల 8వ తేదిన మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఫిష్ ఫెస్టివల్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో 22వ తేది వరకు నిర్వహించబోయే ప్రతీ కార్యక్రమంలో అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని కార్యక్రమాల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. నూతనంగా ప్రారంభించిన సమీకృత కలెక్టరేట్‌లో త్వరలో ఆయాశాఖలు షిఫ్ట్ కావాలని శాఖల వారీగా కేటాయించిన ఛాంబర్‌లో విధులు నిర్వహించాలని వారంలోగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని, ప్రతీ ఛాంబర్‌లో కరెంటు మీటర్లు ఏర్పాటుచేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్‌వో లోకేష్, అన్నిశాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :

ఈనెల 11వ తేదీన నిర్వహించే గ్రూప్ 1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అధికారులను ఆదేశించారు. గ్రూప్ 1 పరీక్షకు సంబంధించి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలను అన్ని విధాల సిద్ధం చేయాలన్నారు. కేంద్రాల్లో అవసరమైన తాగునీటి వసతి కల్పించాలని, విద్యుత్ సౌకర్యాలతో పాటు అవసరమైన ఇతర అన్ని రకాల వసతులు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 10 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉదయం 10.30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, అభ్యర్థులను ఎనిమిది గంటల నుండి సెంటర్ లోపలికి పంపించాలని సూచించారు. సెంటర్ సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ముందస్తుగా అభ్యర్థులు చేరుకునే విధంగా ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రాజేశ్వర్, డీఈఓ అశోక్, డిఎస్పి శ్రీనివాస్, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు చేయాలని బీజేపీ నాయకులు, రైతుల కలెక్టరేట్ ముట్టడి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : ఇటీవల కురిసిన వర్షాలకు తమ ధాన్యం పూర్తిగా పాడవుతుందని, రైతులకు సంబంధించిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని మంగళవారం రోజు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి నాయకులు, రైతులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భగా మాజీ ఎమ్మెల్యే బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేయకుండా రోజుల తరబడి రైతులను వేచిచూసేలా చేస్తున్నారని, ధాన్యం కొనుగోలు సెంటర్లలోనే రైతులు రోజుల తరబడి అక్కడే ఉంటున్నారని, దీంతో రైతులకు సంబంధించిన ధాన్యం వర్షాలకు కొట్టుకుపోయి నష్టాలపాలవుతున్నారని మండిపడ్డారు. వారం రోజుల్లో కొనుగోల్లు జరిగేలా చూస్తామని చెప్పి చెప్పిన జిల్లా కలెక్టర్ నేటి వరకు ధాన్యం కొనుగోళ్ల జరుపకపోవడంతో రైతులు ఆవేదన



చెందుతున్నారని, వారి ఓపిక నశించి కలెక్టర్ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడించామన్నారు. మరో వారంలోగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చేస్తామని అడిషినల్ కలెక్టర్ హామీనిచ్చారు. వారం రోజుల్లో ధాన్యం పూర్తి సేకరణ చేయకుంటే 25 వేల మంది రైతులతో కలిసి నిర్మల్ అష్టదిగ్బంధం చేస్తామని మహేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఒరిస్సాలో జరిగిన రైలు ప్రమాదానికి కేంద్రమే బాధ్యత వహించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ఒరిస్సా రాష్ట్రంలోని బాలేశ్వరం జిల్లాలో జరిగిన రైలు ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే సూర్యకాంత్ అన్నారు. మంగళవారం టీఎన్జీవో భవనంలో సంఘ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒరిస్సాలోని బాలేశ్వరంలో జరిగిన రైలు ప్రమాదంలో 278 మంది మరణించిన సందర్భంగా వారందరికి శ్రద్ధాంజలి ఘటించామని అన్నారు. రైలు ప్రమాదంలో గాయాలపాలైన వారికి ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్సలు అందించాలన్నారు. వారి ఆరోగ్యాలు మెరుగుపడాలని, కేంద్ర రైల్వేశాఖ మంత్రిని వెంటనే సస్పెండ్ చేయాలని, ఈ ఘోరప్రమాదానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మరణించిన వారి కుటుంబంలో 50 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, గాయాలపాలైన వారికి 30 లక్షల ఆర్థిక సాయం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్, బహుజన ముక్తి పార్టీ జిల్లా సెక్రటరీ బోనగిరి లక్ష్మణ్, లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జాదవ్ అశోక్ నాయక్, బహుజన ముక్తి పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ మహారాజు గంగాధర్‌లు పాల్గొన్నారు.

## అక్కాపూర్‌లో బడిబాట కార్యక్రమం



నిర్మల్ రూరల్, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచడమే లక్ష్యంగా చేపట్టిన జయశంకర్ బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. నిర్మల్ రూరల్ మండలం అక్కాపూర్ గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన గురించి వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలనఉ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు అందించడంతో పాటు నాణ్యమైన విద్య అందుతుందని కౌన్సిలర్ దర్శనం నర్సవ్వ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ హరిజన వాడలో మంగళవారం జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్యాబోధన గురించి వివరించారు. బడీడు పిల్లలందరినీ సర్కారు పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు సిద్ధ పద్మ తదితరులు ఉన్నారు.

## చిరుతదాడిలో చనిపోయిన ఆవు యజమానికి నష్టపరిహారం అందజేత

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : చిరుతపులి దాడిలో చనిపోయిన ఆవులకు సంబంధించిన యజమానులకు నష్టపరిహారంను ముథోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు జి.విఠల్‌రెడ్డి మంగళవారం రోజు అందజేశారు. చుచుంద్ గ్రామానికి చెందిన రాజేష్‌కు 20,000 రూపాయలు, బూరుగుపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ సురేష్‌కు 22000 రూపాయలను వారికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చేతుల మీదుగా నష్టపరిహారం చెక్కులను అందజేశారు.



నిర్మల్ వార్త

## ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమం





ముథోల్, ప్రభాతవార్త : బడీడు పిల్లలనఉ బడిలో చేర్పించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మండల విద్యాధికారి జి.మైసాజి అన్నారు. మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ముథోల్ మండలంలోని ముద్గల్, మచ్కల్ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పే విధంగా పోషకులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌తోపాటు పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో అన్నిరకాల సౌకర్యాలు కల్పించడంలో భాగంగా మన ఊరు మనబడి ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. బడిబాట కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని వెల్లడించారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు నుంచి వలస వచ్చిన తల్లిదండ్రుల పిల్లలను సైతం పాఠశాలలో చేర్పించుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 9 వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని 41 పాఠశాలల పరిధిలో బడిబాట కార్యక్రమం విజయవంతంగా సాగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతీరోజు పాఠశాల పరిధిలోని గ్రామాల్లో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేవిధంగా ప్రోత్సహిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు సైతం తమవంతుగా సహకరిస్తున్నారని పేర్కొన్నారు.

## ఘనంగా జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు

– హాజరైన ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు

ఖానాపూర్, ప్రభాతవార్త : రాష్ట్ర మంత్రి కేటీఆర్ మిత్రుడు భుక్యా జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, భారీ



అభిమానుల నడుమ ఖానాపూర్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. జాన్సన్ నాయక్ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు పెంబి, దస్తురాబాద్‌తో పాటు పలు మండలాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు. పెంబి మండల కేంద్రంలో జాన్సన్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెట్టి ధర్మేందర్, గోదూరి సరోజ, బదుగు మల్లేష్, సుతారి మహేందర్, అబ్జల్ ఖాన్, ధర్మారెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం



నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు పట్టణంలోని అంబేద్కర్ భవనంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జీఎం నర్సింహారెడ్డి పరిశ్రమల ద్వారా వివిధ రంగాలలో అభివృద్ధి చెందిన వారి జాబితాను వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి ఎంతో ప్రోత్సహిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల ద్వారా ప్రోత్సహించడంతో పది మందికి ఉపాధి కలుగుతుందన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీలకు 35 శాతం రాయితీతో కూడిన లోన్లు మంజూరయ్యాయని అన్నారు. పాడి పరిశ్రమ, ఆటోమొబైల్స్ తదితర రంగాలలో అభివృద్ధి చెందడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. నిర్మల్ జిల్లాకు కొత్త కొత్త పరిశ్రమల రంగాలు రావాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎంఎస్ఎం, పిఎం ఈజీపి కింద పెద్ద మొత్తంలో లోన్లు తీసుకుని సరైన మార్గంలో చెల్లించడం అభినందనీయమన్నారు. టిఎస్ ఐపాస్ కింద కొన్ని కోట్ల పెట్టుబడులతో అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. పరిశ్రమలకు వివిధ రకాల రాయితీలు షెడ్యూల్ కులాల తెగలకు, దివ్యాంగులకు ప్రత్యేకమైన రాయతీలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సహకాలు అందించబడుతాయని అన్నారు. అనంతరం జిల్లా జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా ఏర్పడినప్పటి నుంచి అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో పరిశ్రమల ద్వారా ప్రతీఒక్కరూ లబ్ధి పొందుతున్నారని తెలిపారు. పరిశ్రమల శాఖ అధికారి జీఎం నర్సింహారెడ్డి మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు 391 యూనిట్లకు 24.79 కోట్లు మంజూరయ్యాయని, అలాగే షెడ్యూల్ తెగలు 264 యూనిట్లకు 15.89 కోట్లు దివ్యాంగులకు 28 యూనిట్లకు రెండు కోట్ల 59 లక్షలు మంజూరయ్యాని తెలిపారు. పిఎం ఈజీపీ కింద కొత్తగా పరిశ్రమల అభివృద్ధికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివిధ రకాల పరిశ్రమల రంగాలలోని యువకులకు దాదాపు అరకోటి వరకు సబ్సిడీతో కూడిన లోన్స్ అందించడం జరిగిందన్నారు. పరిశ్రమల రంగాలలో అభివృద్ధి, ఉత్తమ ప్రతిభకనబర్చిన కార్తీక్, గంగాప్రసాద్, వెంకటేష్, రాజేష్‌లకు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ప్రశంసాపత్రంతోపాటు మెమోంటోలను అందజేశారు. అంబేద్కర్ భవన్ ఆవరణలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో పిడి విజయలక్ష్మి, ఆర్డీవో స్రవంతి, పరిశ్రమల శాఖ అధికారులు జీఎం నర్సింహారెడ్డి, కీర్తికాంత్, రతన్, తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ పరిశ్రమల అభివృద్ధికి కృషి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి కృషిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలను పురస్కరించుకొని మంగళవారం పారిశ్రామిక ప్రగతి దినోత్సవం సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పియం క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు



కలెక్టర్ రాజేశం, చాహత్ బాజ్‌పాయి, జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి, సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కులతో కలిసి జ్యోతి ప్రజ్వజల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అందరి సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో పెట్టుబడి రాయితీ, అమ్మకపు పన్ను, విద్యుత్ వాడకం చార్జీలు, పారిశ్రామిక భూమి కొనుగోలు రాయితీలు, ఉద్యోగ నైపుణ్యాభివృద్ధి కొరకు ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల ఖర్చుపై రాయితీ, మహిళా పారిశ్రామికులకు అదనపు ప్రోత్సాహకాలు లాంటి ఎన్నో అవకాశాలు కల్పిస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లాలో చిన్న పరిశ్రమలు, జిన్నింగ్ మిల్లులు, రైస్‌మిల్లుల ద్వారా రైతులకు, కార్మికులతో ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో భారీ పరిశ్రమ అయిన సిర్పూర్ కాగితం మిల్లు మూతపడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో ఆ్యధిక రాయితీ ప్రకటించి పున: ప్రారంభించడం జరిగిందని, ఈ నేపథ్యంలో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, దివ్యాంగ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం ఎన్నో రాఇతీ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. గత దశాబ్ద కాలంలో జిల్లాలో టి ప్రైడ్,టీఎస్ ఐపాస్ పథకాల ద్వారా ఎన్నో పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని, నూతన పరిశ్రమల స్థాపనకు జిల్లాలలోని అన్ని మండలాలలో అనుకూల అవకాశాలు కల్పించడం జరిగిందని, నూతన పరిశ్రమల స్థాపనకు జిల్లాలోని అన్ని మండలాలలో అనుకూల వాతావరణం, నెలకొని ఉందని, పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం విద్యుత్ రాయితీలు కూడా ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో జిన్నింగ్, రైస్ మిల్లులతో పాటు



సిరామిక్స్ పర్శిమలు, చిన్న కుటిర పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఐటిఈసి విభాగంలో మీ సేవలో అధిక లావాదేవీలు చేసిన ఆధార్ సర్వీస్‌లు చేసిన జిల్లాలోని మీ సేవా నిర్వాహకులకు ధ్రువపత్రాలు అందజేశారు. వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న ఉత్తమ కార్మికులను సన్మానించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు చేసిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి రఘు, జిల్లా ఈడీఎం మేనేజర్ గౌతం కుమార్, ఎస్పియం ఉపాధ్యాక్షులు మిశ్ర, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ గిరీష్ కుమార్, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, రైస్ మిల్లర్ల అధ్యక్షులు చిలువేరు సత్యనారాయణ, ఎస్పియం జీఎం గిరి, జిల్లాలోని పారిశ్రామికవేత్తలు కార్మికులు, నాయకులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సిఓఈ గురుకులంలో ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ బెల్లంపల్లిలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం సీఓఈ సెట్ ద్వారా ఇంటర్మీడియట్‌లో సీట్లు సాధించిన విద్యార్థులు కళాశాలలో జూన్1న ప్రారంభం రోజున రిపోర్ట్ చేయడం అభినందనీయమన్నారు. ఏదైనా సాదించాలనే పట్టుదలతో క్రమశిక్షణగా ఇష్టంతో చదివితే అద్భుతమైన ఫలితాలు



వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తుండటంతో ఉత్తమమైన ఫలితాలు వస్తున్నాయన్నారు. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని తాము ఏర్పరుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దాగం మహేష్, రేణికుంట్ల సరిత, వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్‌కుమార్, అకడమిక్ కో ఆర్డినేటర్ నాగిని శ్రీరామ వర్మ, అధ్యాపకులు మిట్లా రమేష్, చందా లక్ష్మీనారాయణ, ఆకెనేపల్లి రాజేష్, యం.డి లతిఫ్, అవునూరి రవి, సుంకరి అర్జున్, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

### -ప్రజా గర్జన పోస్టర్లు విడుదల

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్

బెల్లంపల్లి, ప్రభాతవార్త



జూన్ 11న కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో జరగబోయే సిపిఐ ప్రజాగర్జన బమిరంగ సభ పోస్టర్లను సోమవారం రోజున బెల్లంపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీస్ కామ్రేడ్ బాశెట్టి గంగారాం విజ్ఞాన భవనంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేణ శంకర్ విడుదల చేయడం జరిగింది. తదుపరి కలవేణ శంకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రాజా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కునంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ, సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, సిపిఐ వెంకటరెడ్డి, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, విప్లవ కవి గోరేటి వెంకన్న, విప్లవ గాయకులు వందేమాతరం శ్రీనివాస్, హాజరు అవుతున్నారని అన్నారు. కావున అధిక సంఖ్యలో ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రేగుంట చంద్రశేఖర్, పట్టణ కార్యదర్శి కామ్రేడ్ డిఆర్ శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నర్సయ్య, ఇప్పకాయల లింగయ్య, బీమానాధుల సుదర్శన్, మిట్టపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కామ్రేడ్ బియ్యాల ఉపేందర్, బెల్లంపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల రామచందర్, బండారి శంకర్, పులిపాక స్వామిదాస్, బొల్లం తిలక్ అంబేద్కర్, కొంకుల రాజేష్, పులిపాక ప్రణీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సిఓఈ గురుకులంలో ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ బెల్లంపల్లిలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం సీఓఈ సెట్ ద్వారా ఇంటర్మీడియట్‌లో సీట్లు సాధించిన విద్యార్థులు కళాశాలలో జూన్1న ప్రారంభం రోజున రిపోర్ట్ చేయడం అభినందనీయమన్నారు. ఏదైనా సాదించాలనే పట్టుదలతో క్రమశిక్షణగా ఇష్టంతో చదివితే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తుండటంతో ఉత్తమమైన ఫలితాలు వస్తున్నాయన్నారు. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని తాము ఏర్పరుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దాగం మహేష్, రేణికుంట్ల సరిత, వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్‌కుమార్, అకడమిక్ కో ఆర్డినేటర్ నాగిని శ్రీరామ వర్మ, అధ్యాపకులు మిట్లా రమేష్, చందా లక్ష్మీనారాయణ, ఆకెనేపల్లి రాజేష్, యం.డి లతిఫ్, అవునూరి రవి, సుంకరి అర్జున్, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన, పోటీలు

**-తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహణ**

**-వరుస కార్యక్రమాలతో కళకళలాడుతున్న కళాశాల**



**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు మంగళవారం కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ పథకాలపై చేపట్టిన ఈ వ్యాసరచన పోటీలలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు వ్యాసాలు రాశారు. అనంతరం విద్యార్థులకు పాట పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఆలోచింపజేశాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలను ఈ సందర్భంగా ఎంపిక చేశారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ శ్రీలత పర్యవేక్షించారు. ఆయా పోటీలలో పాల్గొన్న వారిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి ఈ నెల 20న జరిగే దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో బహుమతులు ప్రధానం ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ పి.శ్రీలత అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూకబ్జాకు యత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త**

భూకబ్జాకు యత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నర్సంపేట బిజెపి పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల సర్వే నెంబర్ 204లో గల 20 గుంటల భూమి కొంత మంది అధికార పార్టీ నాయకులు కబ్జా చేసిన విషయం గూర్చి తహసీల్దార్‌కు మెమోరాండం అందించారు. నర్సంపేట మున్సిపాలిటి పరిధిలో నంగునూరి నారాయణరావుదొర ఇతను ప్రభుత్వానికి ఇనాం భూమి గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. నంగునూరి వారసులు దీనిమీద కోర్టుకు వెళ్లి కొంత భూమిని గుడిసెలు వేసుకున్న వారికి 2001లో పట్టాలు చేసి ఇచ్చినది 204 సర్వే నెంబర్‌లో 20 గుంటల భూమిని కుంచ ఎరుకల సామాజిక వర్గానికి చెందిన కొంత మంది ప్రజలు



గుడిసెలు వేసుకొని 30 సంవత్సరాల నుండి జీవనం కొనసాగించుచున్నారు. మైభూరెడ్డికి సంబంధించిన భూమిలన,ను జూనియర్ కాలేజీకి ఏకలవ్య కాలనీకి విలేకరులకు కేటాయించి పట్టాలు చేసి ఇవ్వడం జరిగింది. అప్పటి జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వాకాటి కరుణ భూమిని పరిశీలించి ప్రభుత్వ భూమిగా ప్రకటించి తాను నిలబడి స్వయంగా గవర్నమెంట్ హద్దురాళ్లు పాటించడం జరిగింది. ఇప్పటికీ హద్దురాళ్లు పైన గవర్నమెంట్ ల్యాండ్ అని లిఖించినటువంటి గుర్తులు ఉన్నాయి. కావున ఆ యొక్క భూమికి కంచె ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేయ వలసిందిగా నర్సంపేట బిజెపి పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. భూకబ్జా చేయడానికి ప్రయత్నించిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని నర్సంపేట పట్టణ బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, కల్వచర్ల రామాంజనేయ, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, వరంగల్ జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు దుగ్యాల సమ్మయ్య, యువమోర్చా పట్టణ అధ్యక్షులు గూడూర్ సందీప్, ద్వారకాపేట శక్తి కేంద్రం ఇంచార్జి చింతం విజయరాణి, బూత్ అధ్యక్షులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం మండల జనరల్ సెక్రటరిగా బాషబోయిన సంజీవ ఎన్నిక



**దుగ్గొండి, జూన్ 5, ప్రభాతవార్త**

దుగ్గొండి మండల సమాచార హక్కు రక్షణ చట్టం జనరల్ సెక్రటరిగా బాషబోయిన సంజీవను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో సమావేశం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ చెట్టబోయిన విద్యాసాగర్ ఆదేశాల మేరకు సంజీవను నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన విద్యాసాగర్, హింగోలి అశోక్‌రావు, అడ్డ సతీష్, జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రావణ్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుముల నరేష్, జాలిగం పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేయడం ఖాయం

**- రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు బానోతు సంగులాల్**

**నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త**

నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాబోవు ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ రాష్ట్ర ఫుడ్ కమీషనర్ డైరెక్టర్ బానోతు సంగులాల్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం వందలాది మంది విద్యార్థులు అసువులు బాసిన తరుణంలో 1997లో మలిదశ ఉద్యమాలకు వరంగల్ జిల్లాలో శ్రీకారం చుట్టామని ప్రొఫేసర్ జయశంకర్ కాళోజి నారాయణరావు మారోజు వీరన్న గద్దర్ తదిలరులు లాంటి మేధాసంపత్తిని ఒక దగ్గరకు చేర్చి తెలంగాణ జన సభ తెలంగాణ మహాసభ పేరిట ఊరూరుకి ఉద్యమాలను వ్యాప్తి చెందించడంలో కీలక పాత్ర పోషించామని సంగులాల్ పేర్కొన్నాడు.



1997లో ఆంధ్రప్రదేష్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమం అప్పటి పీపుల్స్ వార్‌తో సంబంధం ఉందని నక్సలిజానికి సంబంధం ఉన్న వ్యక్తులను నిర్భందించాలని మహాసభలకు సమావేశాలకు తీవ్ర ఆటంకం ఏర్పరిచే వారిని ఎన్ని ఆటంకాలు ఏర్పడిన మేదావులతో చర్చలు, మీటింగ్‌లు ఉదద్యమనే పద్యం తరదితర అంశాలను వరంగల్ జిల్లాలో అధ్యక్షుని హోదాలో పూర్తి స్థాయిలో నెరవేర్చాలని అందుకు తెలంగాణ ప్రజలు ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని బలపర్చుడంతోనే 2001లో ఏర్పాటు చేసిన కేసిఆర్ నాయకత్వంఒల రూపొందిన టిఆర్ఎసన పార్టీకి యావత్ తెలంగాణలోని వరంగల్ జిల్లా ఊతమిచ్చిందన్నారు. ప్రొఫేసర్ జయశంకర్ సార్ చూపిన మార్గంలో ఉద్యమాన్ని ముందుండి నడుపామని అప్పుడు ఆంధ్రప్రదేష్ ప్రభుత్వం వేస్తునన నిర్భందాలకు బయపడకుండా ఉద్యమాలను ఉదృతం చేస్తున్న కమంలో పుట్టిన టిఆర్ఎస్ పార్టీకి కేసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ మేదావులంతా టిఆర్ఎస్ పార్టీలో చేరామని సంగులాల్ పేర్కొన్నారు. త్వరలో రాభోవు అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏవిధంగా నైనా పోటిచేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## కటకం సుదర్శన్ మృతి బడుగు బలహీన వర్గాలకు నిరుపేదలకు తీరనిలోటు

**-ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ**




**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

విద్యార్థి దశలోనే విప్లవోద్యమం పట్ల ఆకిర్షతుడై ఎర్ర జెండా చేత పట్టి ఉద్యమ బాటలో పయనించి తను నమ్మిన సిద్ధాంతం కోసం సోషలిజం, కమ్యూనిజం కోసం, దోపిడి లేని రాజ్యం కోసం, కష్టజీవుల కోసం తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి ప్రజా ఉద్యమంలో పనిచేసిన ప్రజానాయకుడు, పేద ప్రజల ప్రియతమ నేత, తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసంపరితపించిన మహోన్నతమైన మంచి కమ్యూనిస్టు, అమరజీవి కామ్రేడ్ కటకం సుదర్శన్ అని ఈ రోజు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీలో గల కటకం సుదర్శన్ ఇంటిలో జరిగిన సంతాప సభలో జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ మాట్లాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేస్తూ, ఘనమైన నివాళుర్పిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ సుదర్శన్ లేని లోటు ఎన్నటికి తీరనిదని, ఆయనకు కన్నీటి జోహర్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్, ఆరేపల్లి రమేష్, కాంపల్లి రాధ, సబ్బని ఆకాష్, మేకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీకి నిర్మాణమే ఆయుదం

**-ప్రజాపోరాటాలే కమ్యూనిస్టులకు పునాది**

**-ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యుడు కాటం నాగభూషణం**

**నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త**




ప్రజా ఉద్యమాలే కమ్యూనిస్టుల పునాది .ని పెంచుతాయని కమ్యూ నిస్టులకు నిర్మాణమే ఆయుధమని ఆ దిశలో కార్యకర్తలు పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలని ఎంసిపిఐయు పొలిట్ బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) ఎంసిపిఐ(యు) సమావేశం మూడో రోజు కుసుంబ బాబురావు ఎన్‌రెడ్డి హంసారెడ్డి వస్కుల సైదమ్మ వనం సుధాకర్ అధ్యక్ష వర్గంగా కొనసాగాయి. ఈ సందర్భంగా కాటన్ నాగభూషణం మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కమ్యూనిస్టు పార్టీ త్యాగం ఎంత చెప్పుకున్నా తక్కువేనని భూమి భుక్తి విముక్తి కోసం పోరాడింది కేవలం ఎర్రజెండా పార్టీలే అని పోరాడకుండా సాధించింది ఎక్కడా లేదని ఇది చరిత్ర చెప్పిన సత్యమన్నారు. దోపిడి పార్టీలతో మిలాకత్తైన ఏ కమ్యూనిస్టు పార్టీ మనుగడ సాధించదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలకు తాత్కాలికంగా ఎదురుదెబ్బలు తగిలిన భవిష్యత్తు అంతా ఎర్రజెండా పార్టీలదేనని అన్నారు. ప్రపంచీకరణ ప్రభావంతో విదేశీ సంస్కతిలో యువత ప్రజలు కూరుకుపోతున్నారని వినిమయ దారి సంస్కృతి అందరిలో వ్యాపించి ఏం చేసైనా జీవితం గడపాలని తప్పుడు దోరణి పెరుగుతుందని ఆందోలన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, మట్టయ్య, వెంకన్న, తుకారానాయక్, గడ్డం నాగార్జున వంగల రాగసుధ, జిల్లాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లమెంటరీ హాల్ చికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సప్లమెంటరీ పరీక్షలకు ఫీజులు చెల్లించిన విద్యార్థుల హాల్ టికెట్లను అన్ని కళాశాలల యాజమాన్యాలు డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియెట్ బోర్డు సబంధిత వెబ్‌సైట్ ద్వారా కళాశాలల లాగిన్లలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం జనరల్ మరియు ఒకేషనల్ హాల్ టికెట్లు పొందుపర్చాలని, అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు సప్లమెంటరి పరీక్షల హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందజేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం జనరల్‌విద్యార్థులు 1284 మరియు 113 ఒకేషనల్ మొత్తం 1397 విద్యార్థులు కాగా , ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 623 మరియు 118 ఒకేషనల్ మొత్తం 738 విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.

## ఆధార్ కేంద్ర నిర్వాహకుడికి అవార్డు

*జైనూర్, ప్రభాతవార్త :*



ప్రజలకు మంచి సేవలు అందిస్తే సమాజంలో గుర్తింపు లభిస్తుందని జిల్లా జడ్పి చైర్మన్ కోవలక్ష్మి ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. జిల్లాలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కాగజ్‌నగర్‌లోని ఎస్పీయం మైదానంలో ఐటి మరియు పారిశ్రామిక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న వారిని ప్రశంస పత్రాలు అవార్డులు అందించారు. ఇందులో భాగంగా జైనూర్‌కు చెందిన సయ్యద్ ముబారక్ అను ఆధార్ కేంద్రం నిర్వాహకుడికి మంచి సేవలు అందించడం పట్ల ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, నాయకులు అధికారులు ఉన్నారు.

## మోర్చల సంయుక్త సమ్మేళనం

*కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ కాన్పరెన్స్‌హాల్‌లో బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం మోర్చల సంయుక్త సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ 9 సంవత్సరాల పాలనలో 2014 మే 26న నరేంద్ర మోదీ భారత దేశ 15వ ప్రదాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని, భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ పలు నిర్ణయాలు, ఎన్నో పథకాలు విధి విధానాలు అమలు చేశారని వాటిలో 500,1000,2000 రూపాయల నోట్లు రద్దు , జీఎస్టి అమలు, కరోనా సమయంలో టీకాలు వంటి అధికరణ 370 రద్దు, త్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వం సవరణ చట్టం (సిఏఏ), జాతీయ పౌర జాబితా (ఎన్ఆర్‌సి) అమలు వంటివి ఉన్నాయని, 9 సంవత్సరాల పాలనలో భారతదేశం అగ్రస్థానానికి చాలా పలు నిర్ణయాలు చేస్తూ భారతదేశ ప్రతిష్టని ఎంతో ఎత్తుకు తీసుకువెళుతున్నటువంటి నరేంద్రమోడీ పరిపానలలో భారతీయ జనతా పార్టీ ఇచ్చినటువంటి నెల రోజుల కార్యక్రమాలను బూత్ స్థాయిలో చేసేలా ప్రతి ఒక్క కార్యకర్త పాటు పడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, చర్ల మురళి, ఉపాధ్యాక్షులు ఈర్ల విశ్వేశ్వర్‌రావు, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, తాలూకా కన్వీనర్ వీరభద్ర చారి, సొల్లు లక్ష్మి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎలగతి సుచిత్, ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షుడుచాపిడె సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఓబీసి మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఐటిసెల్ కన్వీనర్ అమిత్ బిస్వాస్, కో కన్వీనర్ రనవీర్, మోర్చాల మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## 13వ బెటాలియన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

*హాజీపూర్, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గుడిపేట 13వ బెటాలియన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ర్యాలీ గ్రామ పంచాయతీ పరిధిలోని కోలాంగూడ గ్రామంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి నిత్య అవసర సరుకుల పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అ సందర్భంగా మెడికల్ టెస్టులు చేసి వారికి మందులు ఉచితంగా అందజేశారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్, నోట్‌బుక్స్, చెప్పులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ ఎమ్.ఐ సురేష్, అసిస్టెంట్ కమాండెంట్ రఘునాథ చౌహన్, మెడికల్ డాక్టర్ సంతోష్ సింగ్, డాక్టర్ శ్రీధర్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి

*కోనరావుపేట,ప్రభాతవార్త*



వరి ధాన్యం కొనుగోళ్ల పూర్తి చేసుకున్నట్లు కొలనూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేష్‌యాదవ్ తెలిపారు.మంగళవారం కోనరావుపేట మండలం మంగళ్లపల్లి గ్రామంలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం పూర్తి కొనుగోళ్ల చేసి, మిల్లర్‌లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మహేష్‌యాదవ్ మాట్లాడుతూ ఈ కేంద్రంలో 4,904.80 క్వింటాళ్ల వరి ధాన్యంను 85 మంది రైతుల వద్ద కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 12262 వరి ధాన్యం బస్తాలను మిల్లులకు పంపించడంతో పాటు రైతుల ఖాతాల్లో డబ్బులు జమా చేయడం కూడా జరిగిందన్నారు. ఈ కొనుగోళ్లకు పూర్తిగా సహకరించిన రైతులకు, పాలకవర్గం, సిబ్బంది ధాన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న జెడ్పిటిసి శ్రీలత

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

పాల్వంచ మండలం నవభారతిలో ఏర్పాటు చేసిన పరిశ్రమల ప్రగతి ఉత్సవ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిశ్రమలకు ప్రోత్సాహంగా టిఎస్ఐ పాస్ ఏర్పాటు చేసి చిన్న స్థాయి నుంచి పెద్ద పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి అవకాశం కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత కొనియాడారు. కెటీపీఎస్ అండ్ బీటీపీఎస్ అండ్ ఐటీసీ పరిశ్రమలతో అనుసంధానంగా ఉన్న చిన్న పరిశ్రమలు, దళిత బంధుతో ఏర్పడిన పరిశ్రమల శాఖ వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి అండ్ మైథిలి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రొప్రైటర్, బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ వార్త**

**మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్**

## సమస్యలను పరిష్కరించాలి

**- ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు**

*ఉట్నూర్, ప్రభాతవార్త:*

మంగళవారం ఉదయం ఉట్నూర్ మండలంలోని బాబాపూర్ గ్రామ పంచాయతీ తండ్రా గ్రామ పంచాయతీ గ్రామంలో ముసాల్పాడ్, బాబాపూర్, ఒల్వాడి తాండ్ర సుడిగాలి పర్యటన సందర్భంగా మిషన్ భగీరథ విద్యుత్ సమస్యలు, నీటి సమస్యలు, సీసీ రోడ్డు డ్రైనేజీల పనులను ఎంపీపీ సందర్శించారు. ఉన్నతాధికారులను వెంటనే తీసుకుపోయి ఉన్న సమస్యలపైన త్వరలో పూర్తి చేయాలని అధికారులను సూచించారు. అదేవిధంగా ఒల్వాడి గ్రామం రోడ్డు సమస్య ఉందని ఎంపీపీ వివరించారు. వెంటనే ఎమ్మెల్యే దృష్టికి ఉన్న సమస్యలను పరిష్కారం చేసేందుకు వెంటనే చరవాణి ద్వారా ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మిషన్ భగీరథ జేఈ ఆర్‌బ్ల్యూఎస్ఈ సురేందర్, గ్రేడ్ ఏఈ, సర్పంచ్ తొడసం దేవ్‌రావు, ఉప సర్పంచ్ మనోహర్, జీపీ కారోబార్ ప్రభాకర్ గెడం ఈశ్వర్, నాగోరావు దుంది పటేల్ జగేరావు, తాండ్ర ఉప సర్పంచ్ పెందూర్ బలవంత్‌రావు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణి పకడ్బందీగా నిర్వహించాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత గొర్రెల పంపిణి పకడ్బందీగా నిర్వహించాలని జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పశువైద్యాశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9వ రెండో విడత గొర్రెల పంపిణి కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసిఫాబాద్ మండలంలోని కొమ్ముగూడ, అంకుషపూర్ గ్రామ పంచాయతీల నుండి 24 యూనిట్ల గొర్రెల కొనుగోలకై మహారాష్ట్ర వెళ్తున్న గొల్ల కురుమల వాహాన్ని జెండా ఊరి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ మైనారిటి వెల్ఫేర్ ఆఫీసర్, ఇంచార్జి ఆఫ్ ద పర్చేస్ ఆఫ్ పిప్ యూనిట్స్ రబ్బానీ, డిస్ట్రిక్ట్ వేటనరీ డాక్టర్ సురేష్, డాక్టర్ మురళి కృష్ణ, పశువైద్య సిబ్బంది, యాదవులు పాల్గొన్నారు.

## వేసవి నేపథ్యంలో మజ్జిగ పంపిణి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



వేసవి తాపం నుండి రక్షణ పొందడానికి మజ్జిగ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆటో స్టాండ్ యూనియన్ అధ్యక్షుడు అస్లాం ఖాన్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద ప్రజలకు మజ్జిగ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. యువత సేవ కార్యక్రమాలు చేసి తత్వం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎం హెల్ప్‌లైన్ ఫౌండేషన్ చైర్మన్ ఎండి అహ్మద్, ప్రదాన కార్యదర్శి ఆర్ రంజిత్, ఉపాధ్యాక్షుడు జి. ప్రవీణ్, సహాయ కార్యదర్శి సలీం, కోశాధికారి అబ్బూ, యూనియన్ నాయకులు ముజ్జు, అసద్, సాజీద్, ముఖమిల్, నజీర్, ముఫిత్, ఇర్షాద్, షఫిక్, సమీర్, జుబేర్, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా సర్పంచ్ కుమారుడు రషీద్‌పై చర్యలు తీసుకోవాలి

*చింతలమానేపల్లి ,ప్రభాతవార్త :*



డబ్బా గ్రామ సర్పంచ్ కుమారుడు అబ్దుల్ రషీద్‌పై చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘం నాయుడు, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పి చైర్మన్ సిడాం గణపతి మీడియాతో మాట్లాడుతూ డబ్బా గ్రామంలో రషీద్ అనే వ్యక్తి ఆదివాసి ఇళ్లలో రాత్రి వేళల్లో చొరబడి భయాభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇదే క్రమంలో సోమవారం రాత్రి ఓ మహిళ ఇంట్లో చొరబడి ఉండడాన్ని గమనించిన ఆదివాసిలు రషీద్‌ను పట్టుకొని ప్రశ్నించగా నోటికి ఇష్టం వచ్చినట్లు తిట్టడమే కాకుండా కలం పేరుతో దూషించాడని, మీ వల్ల ఏమీ కాదని భయభ్రాంతులకు గురి చేశాడని పేర్కొన్నారు. రషీద్ అధికార పార్టీలో కొనసాగుతూ ప్రభుత్వం నుండి అందజేసే సంక్షేమ పథకాలు అందజేస్తామని మాయ మాటలు మహిళలకు చెబుతూ లోబర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించాడరు. ఇతనిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆదివాసీలతో న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. దీనికి సంబంధించి స్థానిక నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన వెంట ఆదివాసి సంఘం నాయకులు నారాయణ, బీజేపి జిల్లా కార్యదర్శి దోని శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## ఈతకెళ్లి బాలిక మృతి

*నూతనకల్ 06 ప్రభాతవార్త*



ఈత నేర్చుకోవడానికి వెళ్లి బాలిక మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మాచనపల్లిలో మంగళ వారం చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మట్టిపెల్లి నందిని(12) స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని పాలేరు వాగులో ఈత నేర్చుకోవడానికి వెళ్లింది. ఈ సందర్భంగా తాము ఈత నేర్చుకోవడానికి వాటర్ క్యాన్ కట్టుకోని ఈత కొడుతున్న సమయంలో ఆకస్మాత్తుగా క్యాన్ ఊడిపోవడంతో ప్రమాదవశాత్తు నీట మునగడంతో స్నేహితులు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో తెలపడంతో అప్పటికే నీట మునిగిన బాలిక మృతి చెందడం జరిగిందని తెలిపారు. గతంలో బాలిక తండ్రి వెంకన్న మృతి చెందాడు. కుమార్తెను కోల్పోయిన తల్లి చెల్లిని కోల్పోయిన అక్క రోధనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేసిన సర్పంచ్ పుష్పలత శంకర్

*నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త*



యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కోశిక బీరప్ప మంగళవారం తెల్లవారు ఝూమున అనారోగ్యం కారణంగా మృతి చెందారు.విషయం తెలుసు కున్న గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ.5000/- ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో ఎవరు మృతి చెందినా వారికి కుటుంబానికి ఆర్ధిక సహాయాన్ని అంద జేస్తున్న ఆమెకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలి





### .....నేనావత్ కిషన్ నాయక్

*దేవరకొండ,6జూన్,ప్రభాతవార్త:*

దేవరకొండ నియోజకవర్గంలో నేటి నుండి 10వ తేదీవరకు కొనసాగే సీఎల్పీ నేత బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు భారీ ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్, టిపిసిసి మెంబర్ నేనావత్ కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పడమటిపల్లి గ్రామంలో శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వ హించారు ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. నక్కలగండి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని పనులు పూర్తి చేస్తానని హామి ఇచ్చిన కెసిఆర్ మాట తప్పారని విమ ర్శించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పులపాలు చేశారని దుయ్య బట్టారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని అన్నారు. దళిత సిఎం, దళితులకు మూడెకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, కెజి టూ పిజి హామీలను నెరవేర్చని సిఎం కెసిఆర్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2లక్షల రుణమాఫి, రూ.500లకు గ్యాస్, నిరుపేదలకు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిని, అరాచకాలను ప్రజలకు వివరించడానికి దేవరకొండ నియోజకవర్గానికి వస్తున్న బట్టి విక్రమార్క పాదయాత్ర చందంపేట మండలం తెల్దేవరపల్లి పరిధిలోని నక్కల గండి ప్రాజెక్టునుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. మూడురోజుల పాటు దేవరకొండ నియోజక వర్గంలో పీపుల్స్ మార్చ్ కొనసాగుతుందని , నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాదయాత్రలో పాల్గొని విజయ వంతం చేయాలని కిషన్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేతావత్ బిల్యా నాయక్, ఎండి ఇమ్రాన్, నేనావత్‌కుమార్ నాయక్, శ్రీధర్‌సింగ్, నాగరాజు, జైపాల్ నాయక్, జరుపుల బాలు, ఆంగోతు రమేష్, చిత్రం రమేష్,అంకురి మల్లేష్, కాజా , రాజా నాయక్, బాలాజి , సర్పంచులు,ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు,విద్యార్ధి సంఘం నాయకులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ప్రజలదే : ఎమ్మెల్సీ

*శాలిగౌరారం 06 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ప్రజలదేనని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ పౌర సంపద వేదిక నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో మంగళవారం ప్రభుత్వ బడులను ఎవరు కాపాడుకోవాలి, ప్రభుత్వ బడికి పిల్లలు ఎందుకు రావడం లేదు అనే అంశాలపై రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ప్రజలదేనని లేనట్లయితే ప్రభుత్వ పాఠశాలలు మూతపడతాయని ప్రాశ్చాత్య దేశాలలో కూడా పాఠశాల విద్యారంగం 90 శాతం పైగా ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర రణీలా, తెలంగాణ పౌర సంబంధాల వేదిక



నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షులు పాల్వాయి అంజిరెడ్డి, సర్పంచ్ మామిడికాయల జయమ్మ, ఎంపిటిసి దాసరి ప్రమీల, మాజీ ఎంపిటిసి శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సోమయ్య, రాంరెడ్డి, రవి, మాజీ కో ఆప్షన్ సభ్యులు దేవచిత్తం, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అడిట్ కమిటీ సభ్యులు యాకయ్య, జిల్లా కార్యదర్శి మధుసుదన్‌రెడ్డి, రాకేష్, శంకర్, రఫీ, జయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు ధరఖాస్తులు చేసుకోవాలి

*సూర్యాపేట టౌన్, జూన్ 6 ప్రభాతవార్త*

సిఎస్ఎటి-2024(సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్) యుపిఎస్‌సి ప్రవేశానికి గాను ఉచిత శిక్షణ కొరకు తెలంగాణ స్టేట్ షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్, హైద్రాబాద్ వారు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో డిగ్రీ అర్హతతో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన స్త్రీ, పురుషుల నుండి ధరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి, స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ సిహెచ్. రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 6వ తేదీ నుండి జూలై 2వ తేదీ వరకు సంబంధిత వెబ్‌సైట్ దా ్వరా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 3 లక్షల కంటే తక్కువగా ఉండాలన్నారు. ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు జూలై 9న ఉదయం 10:30 గంటల నుండి మద్యాహ్నం 1:30 గంటల వరకు హైద్రాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లా కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 040-23546552, 99891 29935 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## బీరప్పకు నివాళి అర్పించిన రమేశ్ గౌడ్

*నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త*



మండలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కోశిక బీరప్ప అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు గ్రామానికి చెందిన యువ నాయకుడు మాదగోని రమేశ్ గౌడ్,మంగళవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట గ్రామ యువ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త*



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన ఓరుగంటి లింగయ్య మంగళవారం అనార్యోంగతో అకాల మరణం చెందగా నియోజకవర్గ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ఆర్ధిక సహాయం అందజేశారు.

## ప్రైవేట్, కార్పోరేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడిని అరికట్టాలి

*సూర్యాపేట రూరల్, జూన్ 6 ప్రభాతవార్త*

ప్రైవేట్, కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడిని అరికట్టాలని తెలంగాణ అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరం జిల్లా కన్వీనర్ జె. నర్సింహారావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడి కారణంగా పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారన్నారు. నామమా త్రపు వసతులతో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అరకొర వసతులతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయల్లో ఫీజులు వస్తున్నాయని, వెంటనే సంబంధిత శాఖ అధికారులు నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు "దశాబ్ది ఉత్సవ" కళ

-ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా వివిధ పోటీలు
-రంగవల్లులతో ఆకట్టుకున్న విద్యార్థినిలు
-ఆలోచింపజేసిన పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల కళ కొనసాగుతుంది. ఈ నెల రెండవ తేదీ నుండి నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.గోపాల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగాయి.



--ఆకట్టుకున్న రంగవల్లులు...

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల వరండాలో చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు రకరకాల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల, పథకాలను ప్రతిబింబించేలగా వేసిన రంగవల్లులు ఆతోచింపజేశాయి. ఉత్తమ ముగ్గులు వేసిన విజేతలను ఈ సందర్భంగా ఎంపిక చేశారు.

--ఆలోచింపజేసిన పోస్టర్లు..

విద్యార్థులు వివిధ అంశాలపై వేసిన పోస్టర్లు ఆలోచింపచేసాయి. 'విద్యార్థి దశ నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ జీవితాన్ని ఉన్నతంగా మలుచుకునే విధంగా రూపొందించిన పోస్టర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా తెలంగాణ గురించి పలు పథకాల గురించి ప్రదర్శించిన పోస్టర్లు న్యాయ నిర్ణేతలను ఆకర్షించాయి.

--20న విజేతలకు బహుమతులు..

విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పోస్టర్లను విద్యార్థినులు వేసిన రంగవల్లులను కళాశాల ప్రిన్సిపాల్ ఎం.గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, అకాడామిక్ కోఆర్డినేటర్ శ్రీలత పర్యవేక్షించారు. ఆయా పోటీలలో పాల్గొన్న వారిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని విజేతలుగా ఎంపిక చేశారు. వారికి ఈ నెల 20న జరిగే దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో బహుమతుల ప్రధానం ఉంటుందని ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ పి.శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌కు వచ్చిన మాజీ స్పీకర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నిర్వహించే భారీ ఆత్మగౌరవ సభలో పాల్గొనేందుకు తెలంగాణ అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి మంగళవారం జిల్లా కేంద్రానికి చేరు కున్నారు. ఈసందర్భంగా ఆదిలాబాద్‌లోని శాంతినగర్‌లో గల ఎమ్మెల్యే జోగు రామన్న స్వగృహానికి వచ్చిన మాజీ స్పీకర్‌కు ఎమ్మెల్యే స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న తనయుడు, మున్సిపల్ ఛైర్మన్ జోగు ప్రేమేందర్ ఎమ్మెల్యే సతీమణి జోగు రమ, డీసీసీబీ ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి మధుసూదన చారిని శాలువాతో సత్కరించి పూల మొక్కలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీపీ గంద్రత్ రమేశ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజన్న, రంగినేని శ్రీనివాస్, రాము, అశోక్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## ప్రొసిడింగ్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలోనఇ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముధోల్ ఆరే మరాఠ సంఘం సభ్యులకు శివాజీ విగ్రహ నిర్మాణం కోసం రూ.2 లక్షల 50 వేల రూపాయల ప్రొసిడింగ్ కాపీని సంఘ సభ్యులకు మంగళవారం ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అందజేశారు. అదేవిధంగా ముదిరాజ్ సంఘ భవన నిర్మాణం కోసం రూ.3 లక్షల ప్రొసిడింగ్ కాపీని సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ ఛైర్మెన్ సాగరబాయి రాజన్న, ఎంపిపి ఆయేషా అఫ్రోజ్ ఖాన్, మాజీ పీఎసిఎస్ ఛైర్మెన్ సురేంధర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్ నారాయణరావు పటేల్, ఎంపిటిసి శ్రీనివాస్‌గౌడ్, కిషన్, ఆనందరావు పాటిల్, విఠల్, బొర్రన్న, శంకర్, హన్మాండ్లు, పోతన్న, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, సంతోష్ జాదవ్, పవన్, మదన్ మోరే, సంతోష్, గంగాధర్ పాటిల్, గిరి పాటిల్, భీం పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

## మేదరి కులస్థులు దరఖాస్తు చేసుకోవాలి

కడెం, ప్రభాతవార్త :

తెలంగాణ వెనుకబడిన వర్గాల కులచేతి వృత్తుల వారికి లక్ష ఆర్థిక సహాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దమైందని, కావున మేదరి కులస్థులు తక్షణమే ఆర్థిక సాయం కొరకు సంబంధిత వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేసుకోవాలని కడెం మండల మేదరి సంఘం అధ్యక్షుడు సిలివేరి లక్ష్మి నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దగ్గరలోని మీసేవా కేంద్రానికి ఫోటో, ఆధార్‌కార్డు, కుల నివాస, ధృవీకరణ పత్రాలతో వెళ్లి అప్లై చేసుకోవాలని సూచించారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని వడ్తాల్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు పి.లక్ష్మణ్‌కు రూ. 16000, బి.మహేష్‌కు 16000 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆయేషా అఫ్రోజ్‌ఖాన్, మాజీ పీఏసీఎస్ ఛైర్మెన్ సురేందర్‌రెడ్డి, సర్పంచ్ విఠల్‌రెడ్డి, ముద్గల్ సర్పంచ్ రాంచందర్, ఎంపిటిసి ఆత్మ స్వరూప్, ఎంపిటిసి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కడెం, ప్రభాతవార్త :




కడెం మండల కేంద్రంలో పిఎసిఎస్ సెంటర్ వద్ద రైతులకు సబ్సీడీ జీలుగు విత్తనాలను ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎరువులు పుష్కలంగా అందుబాటులో ఉంటున్నాయని అన్నారు. గత పాలకుల పరిపాలనలో రైతులు అష్టకష్టాలు పడుతుండే వారని అన్నారు. భూ సారవంతానికి జీలుగు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు, కడెం, మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

పారిశ్రామిక రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక భుక్తాపూర్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయం డీబీఎన్‌టీ హాల్‌లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ ప్రారంభి ంచారు. స్వయం ఉపాధికి, పారిశ్రామవేత్తలకు పరిశ్రమల శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను, జిల్లా ప్రగతి నివేదికను పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ పద్మ భూషణ్ రాజు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలు స్థాపించి ఉపాధి పొందాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురికి మెమొంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ నటరాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఎల్డీయం భాస్కర్ ప్రసాద్; విజయ డైరీ డీడీ మధుసూదన్ పాల్గొన్నారు.



## ఆదిలాబాద్‌కు వచ్చిన అంబేద్కర్ మనవడు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



డాక్టర్ అంబేద్కర్ మనవడు అడ్వకేట్ ప్రకాష్ అంబేద్కర్‌ను ఎమ్మెల్యే జోగురామన్న కలి శారు. ఆదిలాబాద్‌లోని రాంలీలా మైదానంలో మంగళ వారం జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు ఆదిలాబాద్‌కు వచ్చిన ప్రకాష్ అంబేద్కర్‌ను టీటీడీసీ గెస్ట్‌హౌస్‌లో కలిసిన ఎమ్మెల్యే ఆయన్ని శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంజుమ్ బాయి, దళిత సంఘాల నాయకులు దుర్గం శేఖర్, ఆనంద్, సందీప్ దందగే పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



చట్టాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సివిల్ జడ్జి దేవేంద్రబాబు అన్నారు. భైంసా మండలం కోతుల్‌గాం గ్రామంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి దేవేంద్రబాబు మాట్లాడుతూ చట్టాలు అందరికి సమాన మని అన్నారు. మానవ హక్కుల విధుల గురించి, ప్రతీ ఒక్కరు విద్యను అభ్య సించాలని, సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈనెల 10వ తేదిన లోక్ అదాలత్ కార్యక్రమం ఉంటుందని, మీకు ఏమైన చిన్నపాటి సివిల్స్ సమస్యలు ఉన్నచో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రాజీమార్గమే రాజుగా మారవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి రఘువీర్, భూమేష్ న్యాయవాదులు, సర్పంచ్ సట్ల లావణ్య, ఎంపిటిసి లక్ష్మి, వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి భోజన్న, విడిసి మెంబర్ డాక్టర్ గంగారాం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.